క్లుప్తంగా

నల్లవెల్లిలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం


నల్లవెల్లిలో మహిళలతో మాట్లాడుతున్న దినేశ్

ఇందల్వాయి: మహాత్మ జ్యోతీబా పూలే జయంతిని పురస్కరించుకొని బీజేపీ నిర్వహిస్తున్న గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్ శుక్రవారం పర్యటించారు. నల్లవెల్లిలో దళిత వాడలను సందర్శించి ఎస్సీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నాయకులు సత్యనారాయణ, చిన్ను, నాయిడి రాజన్న, మోహన్‌రెడ్డి, కేపీ రెడ్డి, శశాంక్ రెడ్డి, జగత్ సింగ్, సక్కి శ్రీనివాస్, విష్ణు రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి

సుభాష్ నగర్: జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎం గోవర్ధన్, నిజామాబాదు డీఎల్ పీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సంగ్రామ్ కు సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి లభించింది. ఈ మేరకు వారికి శుక్రవారం పదోన్నతి కల్పిస్తూ బదిలీలు చేశారు. గోవర్ధన్ జగిత్యాల్, సంగ్రామ్ నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

అలరించిన కుస్తీపోటీలు


విజేతకు వెండి కడియం అందిస్తున్న వీడీసీ ప్రతినిధులు

బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో కుస్తీపోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఢిల్లీ నుంచి వచ్చిన బల్జిత్ కౌర్ అనే యువతి పాల్గొని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఫైనల్ పోటీల్లో మహారాష్ట్రకు చెందిన అవినాశ్ ఢిల్లీకి చెందిన బల్జిత్ కౌర్ పోటీపడగా అవినాశ్ గెలుపొందాడు. అనంతరం అవినాశ్‌కు పది తులాల వెండి కడియం, రెండో స్థానంలో నిలిచిన బల్జిత్ కౌర్‌కు రూ. మూడు వేల నగదు బహుమతిని వీడీసీ చైర్మన్ లక్ష్మారెడ్డి అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, వీడీసీ ప్రతినిధులు గ్రామపెద్దలు సంజీవ్, నాగరాజు, అబ్బన్న, పోతారెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

సిరికొండ: మండల కేంద్రంతో పాటు కొండాపూర్, తూంపల్లి గ్రామాల్లో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. నాయకులు దేగాం సాయన్న, మొట్టల రాము, దిగంబర్, శోభన్, సలాం, రాజ్‌కుమార్, ప్రేమ్, రమేశ్, కొండాపూర్‌లో శ్రీధర్, జగన్, బుచ్చన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో వాటర్ షెడ్ యాత్ర


శ్రమదానం చేస్తున్న అధికారులు

సిరికొండ: మండలంలోని తూంపల్లి, గోప్యానాయక్ తండా గ్రామాల్లో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో అధికారులు శ్రమదానం చేశారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. నీటి వృథాను అరికట్టడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశమన్నారు. వాటర్ షెడ్ కార్యక్రమం కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు 75 శాతం రాయితీతో యంత్ర పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

మల్లారంలో ఎన్ఎస్ఎస్ శిబిరం



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో నిశిత డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీ పరిసరాలలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో నిశిత డిగ్రీ కళాశాల చైర్మన్ నిఖిల్, చీఫ్ ప్యాట్రన్ వినయ్, కోఆర్డినేటర్ రాజు, డైరెక్టర్ ఓంషేక్, ప్రిన్సిపాల్ స్వప్న, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్, అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతికి ఇందూరు ముస్తాబు

- ఆలయాలను అలంకరించిన భక్తులు
- నేడు నగరంలో వీరహనుమాన్ విజయయాత్ర


విద్యుత్ వెలుగులో గోల్‌హనుమాన్ ఆలయం, హనుమాన్ మూల విరాట్

నిజామాబాద్ రూరల్: హనుమాన్ జయంతి వేడుకలకు ఇందూరు ముస్తాబైంది. నగరంలోని సారంగపూర్, గోల్ హనుమాన్, నీరుగొండ హనుమాన్, వినాయక్‌నగర్‌లో ఉన్న హనుమాన్ ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఆలయ కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టనున్నారు. జిల్లా కేంద్రంలోని పలు హనుమాన్ ఆలయాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. కోరిన కోరికలు తీర్చే దైవంగా సారంగపూర్ హనుమాన్‌ను ప్రజలు విశ్వసిస్తారు. నగరంలోని ఐదు మాడవీధుల్లో వెలిసిన ఆలయం గోల్ హనుమాన్‌ఆలయం. ఆనాడు ఊరి బయట రావి చెట్టు ఉండేది. ఆ రావి చెట్టుకు స్వయంభుగా హనుమాన్ ఆలయం వెలిసిందిగా చరిత్ర చెబుతోంది. నాగారం అడవిలో వెలిసిన నీరుగొండ హనుమాన్ ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయంలో అంజనీ పుత్రుడు భక్తులకు కొంగు బంగారంగా వెలిసి పూజలు అందుకుంటున్నారు. ఆలయంలో పాలబావి ఉంది.

ఆరు విగ్రహాలు.. రథాలు సిద్ధం

విశ్వహిందూ పరిషత్, హిందూవాహిణి, హిందూ సంఘాలు శనివారం నగరంలో భారీ స్థాయిలో వీరహనుమాన్ విజయయాత్ర నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశాయి. విజయయాత్రలో ఆరు రథాలపై ఆరు విగ్రహాలను ఊరేగించనున్నారు. హనుమంతుడు, శ్రీరాముడు, ఛత్రపతి శివాజీ, భారతమాత, దత్తాత్రేయుడు, మహాశివుడు విగ్రహాలతో రథాలు ముందుకు కదులుతాయి. అన్ని విగ్రహాలు 20 అడుగుల ఎత్తులో ఉంటాయి. వీరహనుమాన్ విజయ యాత్ర కంఠేశ్వర్ ఆలయం నుంచి జెడ్పీ, నాందేవ్‌వాడ, శివాజీచౌక్, గంజి, దేవిరోడ్, గాంధీ చౌక్, పెద్దబజార్ నుంచి ఆర్ఆర్ చౌరస్తా శివాజీ విగ్రహం వరకు యాత్ర కొనసాగుతుంది.



విద్యుత్ వెలుగుల్లో సారంగపూర్ హనుమాన్ ఆలయం


నీరుగొండ హనుమాన్ ఆలయం

డ్రెయినేజీ సమస్యపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా


9వ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

సుభాష్‌నగర్: నగరంలోని డివిజన్లలో ఉన్న డ్రైనేజీల సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం నగరంలోని 9వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి పర్యటించారు. డ్రైనేజీ కాలువల పూడికలు తీయకపోవడంతో చెత్తా చెదారం, నీరు నిల్వ ఉండటం చూసి మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డివిజన్‌లో డ్రైనేజీ కాలువలు పూడికలు తీయాలని, నిత్యం డ్రైనేజీ పూడికలు తీసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమున్న చోట వాటర్ ట్యాంకులు, బోర్లు వేయాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మిబాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం తన సొంత నిధులతో వేయించిన మంచి నీటి బోరుమోటార్‌ను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని వాటికి మీటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ విస్తరిస్తున్న కారణంగా ఎలక్ట్రికల్ స్తంభాలు, వీధి దీపాల కొరత ఏర్పడుతుందని, దీనికి పరిష్కారంగా స్తంభాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ మురళీ మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్, ఏఈ భూమేశ్, బీజేపీ అధ్యక్షుడు నాగరాజు, మాజీ కార్పొరేటర్ సాయివర్ధన్, కిరణ్, సుందర్ రాథోడ్, సాయి తదితరులు ఉన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న దామెర కిరణ్

నిజామాబాద్‌అర్బన్: విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ పేర్కొన్నారు. నగరంలోని నాందేవ్‌వాడ సీఐటీయూ భవన్‌లో ఎస్ఎఫ్ఐ 24వ జిల్లా మహాసభలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి నిధులు, విద్యాశాఖ మంత్రిని కేటాయించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై ఎలాంటి నిర్బంధాలను ప్రయోగించినా పోరాటాలను ఆపబోమని మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోతూ విద్యను అంగట్లో సరుకుగా మార్చడం తగదన్నారు. విద్యారంగాన్ని ప్రోత్సహించడంలో కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయన్నారు. అనంతరం ఐదు తీర్మానాలను ఆమోదించారు. అంతకుముందు ఐటీఐ మాజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రావు ప్రారంభోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా మాజీ కార్యదర్శి రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి


పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- జ్యోతీబాపూలే జయంతి వేడుకల్లో వక్తలు


బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్: మహాత్మా జ్యోతీబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో జ్యోతీబాపూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ, చిత్రపటాలకు నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న విగ్రహాల పార్క్ వద్ద జ్యోతీబాపూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, కాంగ్రెస్ భవన్‌లో పూలే చిత్రపటానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, సుడా చైర్మన్ కేశ వేణు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ భవన్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


నివాళులు అర్పిస్తున్న మాల మహానాడు నాయకులు


ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో..


జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..


సిరికొండ మండలం సత్యశోధక్ పాఠశాలలో..


బోర్గాం(పి)లో ఎమ్మార్పీఎస్ నాయకులు


ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో..



రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


బహుజన లెఫ్ట్ పార్టీ ఆధ్వర్యంలో..


జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో..

లైఫ్ సర్టిఫికెట్లను వెంటనే సమర్పించండి

నిజామాబాద్ నాగారం: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గతేడాది నవంబర్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని వారు ఎవరైనా ఉంటే కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సమ్మెను విజయవంతం చేయాలి

డిచ్‌పల్లి: డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఒక రోజు టోకెన్ సమ్మెను గ్రామ పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) జిల్లా నాయకుడు మురళి పిలుపునిచ్చారు. డిచ్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు గంగారాం, రాజేశ్వర్, దుర్గా, నరేశ్, రమేశ్, బాబు, మహేశ్ పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే ఉద్యోగ అవకాశాలు

ఖలీల్‌వాడి: యువత చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొందితే ఉద్యోగాలు పొందవచ్చని ఏసీపీ రాజావెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్లమ్మగుట్ట రెడ్డీస్ అకాడమీలో నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్ మెలకువలను, నైపుణ్యాలను ఈ సంస్థ ఉచితంగా అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ టీం లీడర్ అజీమ్ శ్రీ పాల, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహా ఏ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. నందిపేట్ పాలిటెక్నిక్‌లో 14 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని అన్యాయంగా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు భూదేవి, హనుమందాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	93,700	వెండి(కిలో)	98,000
22 క్యారెట్స్	85,562		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జాక్(తెలుగు)-10.45, 1.30, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-1.40, 10.20
	ఫలక్‌నుమా దాస్(తెలుగు)-4.30
	అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి(తెలుగు)-7.30
స్క్రీన్-3	జాట్(హిందీ)-11.00, 1.40, 7.30
	అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -4.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-10.40, 1.35, 7.15, 10.10
	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-4.30
స్క్రీన్-2	జాక్(తెలుగు)-10.20, 1.15, 4.10, 7.05, 10.00
స్క్రీన్-3	జాట్(తెలుగు)-10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-4	అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -10.05, 1.10, 4.15, 10.25
	ఫలక్‌నుమా దాస్(తెలుగు)-7.15

లలితామహల్ జాక్ (తెలుగు)
దేవి గుడ్ బ్యాడ్ అగ్లీ (తెలుగు)
నటరాజ్ జాట్(హిందీ), విజయ్ మ్యాడ్ స్క్వేర్

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న ఏఎస్సై సుశీల్‌కుమార్

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్‌లో సైబర్ నేరాలపై ఏఎస్సై సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ వసంత, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రకు గిరిరాజ్ విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్: విజ్ఞాన విహారయాత్రలో భాగంగా గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని భారత రసాయన విజ్ఞాన సంస్థ (ఐఐసీటీ)ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రసాయన శాస్త్ర ప్రయోగ పద్ధతులు, పరిశ్రమల్లో వాడే నవీన సాంకేతిక పద్ధతులను ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు రాజేశ్, రమణ, హన్మాండ్లు, రంజిత్, రాము, భార్గవి, 50మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఖలీల్‌వాడి: నగరంలోని కంఠేశ్వర్ ఆలయం ఎదుట సత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పట్టణ సీఐ శ్రీనివాసరాజు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రవీందర్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు రాజేశ్ కోరారు. సిరికొండ మండలం కొండాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో కలిసి సభ వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. నాయకులు ప్రకాశ్, విష్ణు, ఈశ్వర్, సాయిరాం, నరేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.